జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతిపక్షం - ప్రజలకోసం
నిజామాబాద్, కామారెడ్డి
ఆదివారం 29 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## శ్రీ కాలభైరవ స్వామి హుండీ లెక్కింపు



**రామారెడ్డి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి, రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న మహా పుణ్యక్షేత్రం,శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం లో శనివారం దేవస్థానం యొక్క హుండీలలో 4,72,446/- రూపాయలు లెక్కింపు జరపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీరామ్ రవీందర్, కార్యనిర్వహణ అధికారి ప్రభు, ఇసన్నపల్లి మరియు రామారెడ్డి మహిళా సేవా సమితి భక్తులు, ఆలయ సిబ్బంది. జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, అర్చకులు శ్రీనివాస్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి



### - ఎస్పీ సింధు శర్మ

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28( ప్రజాజ్యోతి):**
పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి.కొత్తగా విధుల్లోకి చేరిన కానిస్టేబుళ్లకు వారి విధి విధానాల గురించి క్షుణంగా లియజేశారు,వార్షిక తనిఖీల్లో భాగంగా బాన్స్ వాడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్ సూచించారు. వార్షిక తనిఖీ లో భాగంగా బాన్స్ వాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది



పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా

## బిసిటియు క్యాలెండర్ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: బిసి ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ వాయిదా వేసిన సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవ అవార్డు కార్యక్రమం ను నిర్వహించాలని కోరగా త్వరలో ఏర్పాటు చేద్దాం అన్నారు. తదుపరి బిసిటియు ఆధ్వర్యంలో జనవరి 5 వ తేదీన నిర్వహించే సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ,కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, బిసిటియు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి నర్సయ్య, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్, సత్యనారాయణ, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక





## కామారెడ్డి పట్టణంలో ..
## తీరనున్న కరెంటు కష్టాలు

### - మొహమ్మద్ అలీ షబ్బీర్


**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

కామారెడ్డి పట్టణంలో తీరనున్న కరెంటు కష్టాలు తీయనున్నాయి .33/11కేవీ సబ్ స్టేషన్ ను మంజూరు చేయించిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హర్షం వ్యక్తం చేస్తున్న కామారెడ్డి ప్రజలు. ఈ సందర్భంగా ప్రభుత్వ



## జనవరి 4న జిల్లా స్థాయి క్విజ్ పోటీలు
## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు వ్యతిరేక ంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ, నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా పాఠశాల స్థాయి విద్యార్థులకు



# కామారెడ్డి పట్టణంలో ..తీరనున్న కరెంటు కష్టాలు

## - మొహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి పట్టణంలో తీరనున్న కరెంటు కష్టాలు తీయనున్నాయి. 33/11కేవీ సబ్ స్టేషన్ ను మంజూరు చేయించిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హర్షం వ్యక్తం చేస్తున్న కామారెడ్డి ప్రజలు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,కామారెడ్డి పట్టణంలో ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ ఎక్కువ పడటం వలన, చుట్టుపక్కల గ్రామాల్లో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి కరెంటు ఇవ్వడం ద్వారా కామారెడ్డి పట్టణానికి కరెంట్ సమస్యలు ఉత్పన్నము అవుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు నాదృష్టికి తీసుకువచ్చారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సి %డ% ఎండి ఆఫ్ ఎన్ పి డి సి ఎల్ వరంగల్ కర్నాటి వరుణ్ రెడ్డి తో మాట్లాడి కామారెడ్డి పట్టణానికి నూతనంగా,3311 కె.వి సబ్ స్టేషన్ కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో మంజూరు చేయించాను. దీనివలన కామారెడ్డి పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఇ సబ్ స్టేషన్ ఉపయోగ పడుతుంది అన్నారు. 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు. త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రెండు.మూడు నెలల లోపు సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తుందన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక





**నాగిరెడ్డిపేట్ డిసెంబర్28 (ప్రజాజ్యోతి)**సీఎం కప్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పేట్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు అర్చన,అభిలాష్ లు ఎంపికైనట్లు పీడీ సబాత్ కృష్ణ తెలిపారు. ఇటీవల జరిగిన సీఎం కప్ మండల స్థాయితో పాటు బిక్కనూరు లో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ విభాగంలో వీరు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ఈ నెల 31.12.2024 నుండి 02.01.25 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాం రెడ్డితో పాటు ఉపాధ్యాయులు బృందం ప్రశంసించా రు. అల ాగే రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికవ్వాలని,తద్వారా పాఠశాలకు, మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

## - ఎస్పీ సింధు శర్మ



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28( ప్రజాజ్యోతి):** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి.కొత్తగా విధుల్లోకి చేరిన కానిస్టేబుళ్లకు వారి విధి విధానాల గురించి క్షుణంగా తెలియజేశారు,వార్షిక తనిఖీల్లో భాగంగా బాన్స్ వాడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్ సూచించారు. వార్షిక తనిఖీ లో భాగంగా బాన్స్ వాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ,పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి సత్యనారాయణ, బాన్సువాడ ఎస్ హెచ్ ఓ ఎం. అశోక్, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 4న జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి






**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ, నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా పాఠశాల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలు జనవరి 4న నిర్వహిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి తెలిపారు. ఈ పోటీలను ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిజామాబాద్ లోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్నపాల్గొనవచ్చని తెలిపారు. ఒక పాఠశాల, కళాశాల నుంచి 5 జట్లకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఒక జట్టులో ఇద్దరు విద్యార్థులు ఉండాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగం, మాదక ద్రవ్యాల వలన నష్టం అనే అంశం మీద క్విజ్ జరుగుతుందని తెలిపారు. క్విజ్ తెలుగు, ఆంగ్లం భాషలో ఉంటుందన్నారు.

# మాధవరావు మృతి ప్రజా హక్కులకు తీరనిలోటు సిపిఎం సంతాపం





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: మానవ హక్కుల వేదిక నాయకులు న్యాయవాది గొర్రెపాటి మాధవరావు గారు గుండెపోటుతో ఈరోజు ఉదయం మరణించినందున ఆయన మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది. ఆయన మృతదేహం పైన పూలదండ వేసి నివాళులు అర్పించిన అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల పట్ల అంకితభావంతో పనిచేసిన మాధవరావు గారు అనేకమంది అభాగ్యులకు న్యాయవాదిగా బాసటగా నిలిచి వారి పక్షాన పోరాటం చేయటంతో పాటు పాలకులు ,యాజమాన్యాలు పేదల పట్ల, కార్మికుల పట్ల చేసే అన్యాయాలకు వ్యతిరేకంగా కోర్టులో తన వాదనలను వినిపించి రక్షణ పోరాటం చేశారని అటువంటి మానవతావాది అకస్మాత్తుగా చనిపోవడం ప్రజా హక్కులకు, ఉద్యమాలకు తీరని లోటని ఆయన అన్నారు వారి మృతికి సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, పల్లపు వెంకటేష్, మరియు నాయకులు రామ్మోహన్రావు, సిర్ప లింగం, ఈవీఎల్ నారాయణ, అనసూయమ్మ, కటారి రాములు తదితరులు ఉన్నారు

# సోమవారం మాధవరావు సంతాప సమావేశం






ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది, మానవహక్కుల నేత గొర్రెపాటి మాధవరావు అకాల మృతికి సంతాప సూచకంగా సోమవారం ఉదయం పదిన్నరకు జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో సంతాప సభ ఏర్పాటు చేసినట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మగుట్ట లో గల గొర్రెపాటి నివాసంలో మాధవరావు పార్థీవశరీరానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ న్యాయవాద వృత్తిలో జీవించి,ప్రజా సంఘాలలో,మానవ హక్కుల వేదికలలో ప్రజల జీవన విధానంలో సామాజిక,ఆర్థిక ,రాజకీయ మార్పులకు శ్రమించిన ప్రజల మనిషి మాధవరావు అని జగన్ కొనియాడారు. జిల్లాకోర్టు హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో జిల్లా జ్యుడిషియరి తరపున నివాళులు అర్పించిన అనంతరం బార్ సమావేశపు హాల్ లో శ్రద్ధాంజలి ఘటించనున్నట్లు జగన్ తెలిపారు

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ను కలిసిన తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు అఖిల్ రావు

తాడ్వాయి డిసెంబర్ 28(ప్రజా జ్యోతి)ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు అఖిల్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కొన్ని సమస్యల పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ యూత్ అధ్యక్షులు ,యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని బలంగా గెలిపించాలని ఎమ్మెల్యే మదన్మోహన్ యూత్ అధ్యక్షులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు,



అశోక్ రావు, మైపాల్, శేఖర్, చిరంజీవి ,భరత్ రావు, శ్రీకాంత్ ,గ్రామాల యూత్ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో



రెంజల్, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి ): రెంజల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను శనివారం రోజున ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వంటశాల లోని వంట సామాగ్రిని పరిశీలించి వంట సామాగ్రి విషయంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని ఆరా తీసి నాణ్యతమైన భోజనాన్ని మేను ప్రకారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ ఎంపీడీవో శ్రీనివాస్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 2న ఏకసభ్య కమిషన్ రాక

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, డిసెంబర్ 28 : ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ గారితో ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ తేదీ: 2.01.2025 రోజున ఉదయం 11.00 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), నిజామాబాద్ నందు ఉపవర్గీకరణ, వివరణాత్మక అధ్యయనం కోసం విచ్చేయుచున్నదని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.నిజామాబాద్, కామారెడ్డిలతో కూడిన ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన వారు హాజరై ఏక సభ్య కమిషన్ కు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. ఎస్సీ కులానికి చెందిన ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, ఇతర ఉద్యోగులు, ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన అన్ని వర్గాల వారు హాజరై ఏకసభ్య కమిషన్ కు తమ తమ వినతులు అందజేయాలని కలెక్టర్ కోరారు. కమిషన్ కు నిర్ధీత నమూనాలో సమర్పించాల్సిన దరఖాస్తు ఫారములు నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో నాగుపాము కలకలం



రెంజల్, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి ): రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రోజున నాగుపాము కలకలం రేపింది.కార్యాలయంలోని బాత్ రూంలో ఒక్కసారిగా నాగుపాము కనిపించడంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు.సిబ్బంది నాగుపామును బయటకు పంపించారు.నాగుపాము బయటకు వెళ్లిపోవడంతో కార్యాలయ సిబ్బంది ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

# సివిల్ సప్లై అమాలీల నిరువధిక సమ్మెకు నోటీస్




**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28( ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై హమాలీ. ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం ఆధ్వర్యం లో సివిల్ సప్లై అమాలి జిల్లా అధికారి బిక్షపతి నిర్వాదిక సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు మాట్లాడుతూ, ఈనెల 18వ తేదీన సివిల్ సప్లై హమాలీలు సివిల్ సప్లై కమిషనర్ ఆఫీస్ ముందు హైదరాబాదులో ధర్నా నిర్వహించి నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా సివిల్ సప్లై హామీలకు జీవో ఇవ్వాలని రెండు సంవత్సరాలకు ఓసారి ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని ఈఎస్ఐ పిఎఫ్ ఇవ్వాలని మహిళా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని పెరిగిన ధరలు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు గత ప్రభుత్వము ఈ ప్రభుత్వం సంవత్సరం అవుతున్న పెంచలేదని రాష్ట్రవ్యాప్తంగా ఒకటవ తారీఖు నుండి జనవరి నుండి నిర్వాధిక సమ్మెకు వెళుతున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ్ అన్నారు. నిరుపేదలకు అందించే రేషన్ బియ్యాన్ని ప్రభుత్వము నిరుపేదలపై ఎలాంటి ప్రేమ లేదని నిరుపేదలపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే వెంటనే హమాలీల ఎగుమతి దిగుమతి రేట్లు పెంచి వెంటనే జీవో ఇవ్వాలని ఆయన అన్నారు. జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. జిల్లాలో అనేక సంవత్సరాలు అవుతున్న హమాలీల సొంతగోదాం లేక కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల సమస్యలు పట్టించుకో వడంలేదని ఒకటో తారీకు జనవరి నుండి నిర్వాధిక సమ్మెకు వెళ్లడం జరుగుతుందని, జిల్లా అధికారులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్, బాజీ మైపాల్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ క్రీడాకారులను అభినందించిన ఆర్చరీ జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల్ గౌడ్

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో శనివారం రాష్ట్రస్థాయిలో సిల్వర్ మోడల్స్ సాధించిన ఇద్దరు క్రీడాకారులను జిల్లా ఆర్చరీ అధ్యక్షుడు తీగల తిరుమల గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ ప్రతాప్ దాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఇందు, అనుదీప్ లు సిల్వర్ మోడల్ సాధించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి, అడ్వైజర్ పున్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో ఇంటర్ విద్య బోధన జరగాలి

## ప్రతిష్టాత్మకంగా 90 రోజుల ప్రణాళిక

## ఇంటర్ విద్యా ప్రత్యేక అధికారి ఒడ్డెన్న







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఇంటర్ విద్య లో ప్రతిష్టవంతమైన ప్రణాళికతో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు వెళ్లేందుకు ఇంటర్ బోర్డు 90 రోజుల ప్రణాళికను తీసుకొచ్చిందని నిజామాబాద్ జిల్లాకు ఇంటర్ బోర్డు నియమించిన రాష్ట్ర ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డెన్న (హైదరాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి, స్పెషల్ ఆఫీసర్) అన్నారు. నిజామాబాద్ జిల్లాలో శనివారం పలు కళాశాలలను తనిఖీ చేసి ఆయన సమీక్షించారు . ఉదయంని జామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో, మధ్యాహ్నం డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీ ఒడ్డెన్న తనిఖీ చేసి సమీక్షించారు. నిజామాబాద్ ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తోపాటు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీ బుద్ధిరాజ్, శ్రీ చంద్ర విట్టల్ ఆయా కళాశాలల అధ్యాపకులు ఈ సమీక్ష సమావేశాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సబ్జెక్టుల అధ్యాపకులు తమ వ్యక్తిగత ఫలితాలను మాత్రమే ఇప్పటివరకు చూసుకుంటున్నారని, దీనివల్ల గ్రూపు ఉత్తీర్ణత శాతం, కళాశాల ఉత్తీర్ణత శాతం తగ్గుతోందని, ఇక ముందు తమ గ్రూపులకు సంబంధించిన ఇతర సబ్జెక్టుల అధ్యాపకులతో విద్య బోధన లో సమన్వయం చేసుకుంటూ ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. ఆయా గ్రూపులలో నిర్దేశించిన మేరకు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గితే ఇంటర్ బోర్డు అధ్యాపకుల పై చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అధ్యాపకుల బోధన తీరు తో పాటు, కళాశాలకు హాజరవుతున్న విద్యార్థుల కు ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల మార్కుల వివరాల నమోదు, వచ్చే మార్చి నెలలో నిర్వహించే వార్షిక పరీక్షలలో సాధించాల్సిన వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఆయన దిశా, నిర్దేశం చేశారు. ఇక పై అధ్యాపకులు సమన్వయంతో ముందుకు వెళ్ళనట్లయితే ఇంటర్ బోర్డు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. ఇంటర్ బోర్డు కమిషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య పర్యవేక్షణలో ప్రత్యేక అధికారుల ను నియమించి చదువులో వెనుకబడిన, కళాశాలకు రెగ్యులర్గా రాని విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు వారి నీ అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులుగా తయారు చేసేందుకు 90 రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారనీ శ్రీ ఒడ్డేన్న అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకుల పనితీరును ఆయన సమీక్షించి, అంచనా వేశారు. కళాశాలకు రాని విద్యార్థులను కచ్చితంగా రప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు, సలహాలు చేశారు. పరీక్షలకు విద్యార్థులను మానసికంగా సిద్ధం చేయడంతో పాటు వారి భవిష్యత్తు అధ్యాపకుల చేతిలో ఉందని గమనించాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలకు వస్తున్న పేద, మధ్య తరగతి, వెనకబడిన తరగతుల కులాల, మైనారిటీ వర్గాల విద్యార్థులను జాగరుకుతతో గమనిస్తూ, వారి స్థితిగతులను, పరిస్థితులను అంచనా వేస్తూ సబ్జెక్టులను బోధించెందుకు శ్రద్ధ వహించాలనీ ఆదేశించారు. చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించిఉదయం, సాయంత్రం ప్రతి అధ్యాపకుడు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. ఈ విషయం పై ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు ఖచ్చితంగా వ్యవహరించాలన్నారు.జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ మాట్లాడుతూ ఇదివరకే 90 రోజుల ప్రణాళికపై అన్ని కళాశాల అధ్యాపకులతో ప్రిన్సిపాల్ లతో సమావేశాలు నిర్వహించమని, అయినప్పటికీ పరిస్థితులలో మార్పులు రాకపోతే ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పిస్తానని హెచ్చరించారు. వచ్చే ప్రయోగ పరీక్షలను, వార్షిక పరీక్షలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధ్యాపకులు విద్య బోధన పై శ్రద్ధ వహించాలని అన్నారు.వచ్చే ప్రీ ఫైనల్ పరీక్షల నాటికి ప్రతి విద్యార్థి కి తాము ఉత్తీర్ణులవుతామన్న భరోసాను కల్పించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవ స్వామి సేవలో కామారెడ్డి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్

**రామారెడ్డి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్న మాజీ ఉమ్మడి సదాశినగర్ ఎంపీపీ, ప్రస్తుత కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పండ్ల రాజు కుటుంబ సభ్యులు స్వామి ంవా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల య పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానం చేయిం చడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ కు న్యాక్ గుర్తింపు




## న్యాక్ లో ఎస్ఎస్ఆర్ కు బి ప్లస్ ప్లస్ గ్రేడ్ గుర్తింపు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ నగరం లో గత 32 సంవత్సరాలుగా డిగ్రీ విద్యార్థులకు విద్యాబోదనలో బ్రాండ్ ఇమేజీ సాధించిన ఎస్ఎస్ఆర్ డీగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు లభించింది.నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ఒక్క ఎస్ఎస్ఆర్ డీగ్రీ కాలేజ్ కు మాత్రమే న్యాక్ అక్రిడేటేడ్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్ ను సాధించిందని ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ యం. మారయ్య గౌడ్ తెలిపారు. ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈ మేరకు శనివారం న్యాక్ నుంచి ఎస్ఎస్ఆర్ కళాశాలకు న్యాక్ గుర్తింపులో గ్రేడ్ బి ప్లస్ ప్లస్ దక్కించుకుందని ఆన్లైన్ లో మేయిల్ వచ్చినట్లు తెలిపారు. ఈ నెల చివరిలో వారంలో న్యాక్ టీం సభ్యులు ఎస్ఎస్ఆర్ కళాశాలను సందర్శించి విద్యా బోదన, వసతులు, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించిందని తెలిపారు. న్యాక్ గుర్తింపు కోసం ఎడాధి క్రితం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా న్యాక్ టీం సంధర్శించి వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా తమకు న్యాక్ గుర్తింపు లభించిందని తెలిపారు.గత మూడు దశాబ్దాలకు పైగా ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థలను విద్యార్థులు, తల్లిదండ్రు లు, ప్రజలు అధరించడం వలననే న్యాక్ గుర్తింపు కోసం ప్రయత్నం చేసి కళాశాలలో సకల సౌకర్యాలు ఎర్పాటు చేశామన్నారు. న్యాక్ గుర్తింపు కలిగిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ఎస్ఎస్ఆర్ రేండవది అని తెలిపారు. ఓక్క గిరిరాజ్ కు మాత్రమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గుర్తింపు ఉందని తెలిపారు. న్యాక్ గుర్తింపు కలిగిన డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు భవిష్యత్తు భాగుంటుందని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ప్రిన్సిపాల్ లత గౌడ్, డైరెక్టర్ హర్షిత్ గౌడ్ తదితరులు ఉన్నారు.







# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జయరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ , కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇలియాస్..

**కామారెడ్డి బ్యూరో , డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సీతారాం ప్రసాద్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జయ రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇలియాస్ భాయ్, రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ ప్రసాద్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశాడని గుర్తు చేశారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి దృష్టికి తీసుకెళ్లి బాధ్యత కుటుంబాన్ని ఆదుకునే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, బలియాల సుదర్శన్, దోమకొండ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, శ్రీకాంత్,ఆశపోయిన శీను, స్వామి, శంకర్ రెడ్డి ముత్యంరెడ్డి, సిద్ధారెడ్డి, శమీ, ముదాం రవి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

